# సూర్య

18వ వసంతంలోకి

www.suryaa.com

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 04, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యా రాధనల తోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

### నులి పురుగుల నివారణకు

# అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి : జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాల యంలోని కలెక్టర్ సమావేశపు హాల్‌లో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లాస్థాయి మిగతా 2లో

# మీడియా సెంటర్ ఏర్పాటు చేసిన కలెక్టర్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించి వివిధ మాధ్యమాల ద్వారా జారీ చేసే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వరంగల్ - ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మీడియా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంసిఎంసి ద్వారా ప్రతిరోజు వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వ్యతిరేక వార్తలు, అనుకూల వార్తలు తదితర వాటిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతిని జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి చెల్లింపు వార్తలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. అలాగే మీడియా సెంటర్ ద్వారా ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన వార్తలను ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా కు చేరవేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసే నియమ, నిబంధనలను రాజకీయ పార్టీలతో పాటు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముందు విధించే సైలెన్స్ పీరియడ్‌లో సైతం నిబంధనలు అన్నింటిని పాటించాలని ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎంసీఎంసి సభ్యులు కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు శేషాచార్యులు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా విద్యార్థినులను అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**




కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల విద్యార్థినులను విద్య,క్రీడలు,అన్ని అంశాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేజీబీవీల ప్రత్యేక అధికారులకు సూచించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులతో కేజీబీవీ లోని విద్యార్థుల ఆహారం, విద్య, నిర్వహణ, తదితర అన్ని అంశాలలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా కేజీబీలలో చదివే విద్యార్తినిలను అన్ని అంశాలలో తీర్చిదిద్ది వారిని మంచి సామర్థ్యం ఉన్నవారిగా తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి జేఈఈ మెయిన్స్, ఎన్ఐటి, నీట్ తదితర ఎంట్రన్స్ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో ప్రతిభ కలిగిన ఎంపికైన విద్యార్థులకు మంచి కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి 5 విద్యార్థినులకు సైన్స్ ఎక్స్పోలకు తీసుకు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. కేజీబీవీల అంతర క్రీడా పోటీలు తోపాటు, జోనల్ స్తాయిలో నిర్వహించే క్రీడలలో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనపరిచి క్రీడలలో రాణించే విధంగా వారిని తయారు చేయాలన్నారు. జెఈఈ, ఎన్ఐటి, నీట్ తదితర పరీక్షలకు ఎన్‌సిఆర్‌టి పుస్తకాలు ఇవ్వటం జరుగుతుందని, ఇందుకు పాఠశాల వారీగా జాబితా రూపొందించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిసిడిఓ సరిత, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, వరంగల్-ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని ,ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు , రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ,

మిగతా 7లో

## ఘనంగా సాయి రామ్ మొబైల్స్ ఉత్సవాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని సాయి రామ్ మొబైల్స్15 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా క్రిస్మస్ న్యూ ఇయర్ సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని లక్కీ డ్రా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఫక్కీరు కొండలు రెడ్డి డ్రా తీసి మొదటి బహుమతిని ఎలక్ట్రిక్ స్కూటర్ భువనగిరి నివాసి అఖిల్ అలీ,రెండవ బహుమతి 43 ఇంచెస్ టివిఎస్ మధు, మూడవ బహుమతి బ్లూటూత్ స్పీకర్ బియాకమ్మ వీరు డ్రాలో గెలుపొందారు, 50 కన్సోలేషన్ బహుమతులు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా దుకాణం యజమాని బద్దం శ్రీనివాసు రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల సేవా దృక్పథంతో 5 వందల లక్కీ డ్రా టికెట్లను అమ్మి అందరి మన్నలను పొందుట సంతోసంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపురం తిరుమలరెడ్డి, మహ్మద్ అనీఫ్, గుమ్ముల మల్లేష్, మహ్మద్ ముథుజా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం

### – డీసీసీ అధ్యక్షులు అండం సంజీవ్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దృష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వంలో నిధులు కేటాయించే విషయంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలు ఉన్నాగాని వారి చేతకారితనానికి నిదర్శనమని తెలిపారు. రానున్న ఎలక్షన్‌లో బిజెపి పార్టీకి, టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఈరపాక నరసింహ సలావుద్దీన్ కైరంకొండ వెంకటేశ్వర్లు, బర్రె నరేష్, శెట్టి బాలయ్య, యాదవ్ సోమయ్య, లైక్ అహ్మద్, బానోతు వెంకట్ నాయక్, వాసుదేవ్, కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

### నెమలిపురి ఎస్సి గురుకుల పాఠశాలలో అదృశ్యమైన

## ఆరుగురు విద్యార్థులు విజయవాడలో ప్రత్యక్షం

### విజయవాడలో ఉన్నట్టు గుర్తించి తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించిన గ్రామీణ పోలీసులు

కోదాడ, మేజర్‌న్యూస్ : గత రాత్రి కోదాడ మండలంలోని నెమలిపురి పునరావాస గ్రామంలో ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాల నుండి ఆరు విద్యార్థులు అదృశ్యమైన విషయం తెలిసిందే. ఈ మేరకు తల్లిదండ్రులు గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ రజిత రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామీణ ఎస్సై సిబ్బంది అదృశ్యమైన విద్యార్థులు విజయవాడలో ఉన్నట్టు గుర్తించి సోమవారం ఆర్మీ కోదాడ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. పాఠశాలలో గత రెండు రోజుల క్రితం జరిగిన ఫేర్వెల్ పార్టీలో విద్యార్థులు మద్యం సేవించారని ఉపాధ్యాయులు మందలించటంతోనే విద్యార్థులు అదృశ్యం అవ్వడానికి కారణం తెలుస్తుంది. ఏదేమైనా ఆరుగురు విద్యార్థులు ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.



## పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడిన వారిని సస్పెండ్ చేస్తాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు లింగయ్య యాదవ్

అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో ఉంటు సీనియర్ నాయకులమంటు చెప్పుకుంటు పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే ఎవరినైనా సరే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తామాని అడ్డగుడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్ హెచ్చరించారు. సోమవారం అడ్డగూడూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో సీనియర్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు ,ముఖ్య కార్యకర్తల సమావేసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని విచ్చిన్నం చేయాలనే ఉద్దేశ్యంతో నాయకుల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఎమ్మెల్యే మందుల సామేల్ పై అనుచిత వాఖ్యలు చేస్తునాన్నరని అన్నారు. మండల పార్టీలో ఏ సమస్యలు ఉన్నా సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు. ఎవరైనా సరే పార్టీకి ,ఎమ్మెలే కు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసిన, మాట్లాడినా పార్టీ నుండి సస్పెండ్ చేయడం ఖాయమని అన్నారు. పార్టీకి అనుకూలంగా పని చేసిన వారికే మొదటగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులూ, ఇతర పథకాలు అందుతాయాని అన్నారు. రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం



కష్ట పడిన వారికే టికెట్లు ఇస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండీ చైర్మన్ నిరంజన్ రెడ్డి,మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్‌లు సోమయ్య, సాగర్, సీనియర్ నాయకులు చిరంజీవి,సైదులు,వెంకన్న కార్యకర్యలు తదితరులు పాల్గోన్నారు.

## అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి : జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

టాస్క్‌ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న అన్ని స్కూల్స్, సంక్షేమ హాస్టళ్ళలలో మాత్రలు వేయించాలి. తీసుకొని వారికి తిరిగి 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,01,560 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలుకొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్యసిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయితీ అధికారులు అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. ఒక సంవత్సరం పిల్లలకు 1/2 (అర టాబ్లెట్), 2 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండడం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్తహీనతకు గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగులు చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం, డిఇఓ అశోక్, డిడబ్ల్యు నరసింహారావు, ఏంటి ఈ పి డాక్టర్ నజియా, డిప్యూటి డిఎంహెచ్ఓ కోదాడ జయమనోహర్ రెడ్డిలతోపాటు మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెండు అరుణోదయల విలీన సభను జయప్రదం చేయండి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ స్థానిక లాల్ బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తారీఖున సూర్యాపేటలో జరిగే రెండు అరుణోదయల విలీన సభ కరపత్రాలు ఆవిష్కరణ ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపుడి వెంకటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ అరుణోదయ సంస్కృతిక సమాఖ్య దోపిడి, పీడన, అణిచివేత, అసమానతలకు వ్యతిరేకంగా అర్థ శతాబ్ద కాలంగా ఆడి పాడుతున్నారని అన్నారు. నాటి సారా ఉద్యమం లోగాని, ప్రత్యేక తెలంగా ణరాష్ట్ర ఉద్యమం లోగానీ ఇలా అనేక సందర్భాలలో జరిగిన ప్రజా ఉద్యమాలలో అరుణోదయ కళాకారులు ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. నిర్బంధాలకు భయపడకుండా బూర్జవ పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు అరుణోదయ ముందు వరసలో ఉంటుందని తెలియజేశారు. కళ అనేది కాలక్షేపానికి కాదని ప్రజల కోసమని గుర్తించి, ప్రజల కోసం ఆడి పాడి అమరులైన బండి యాదగిరి, సుబ్బారావు పాణిగ్రాహి లాంటి అనేకమంది అమరకళావేత్తల అడుగుజాడల్లో కానూరి వెంకటేశ్వరరావు, రామారావులు అందించిన స్ఫూర్తితో అరుణోదయ ఈ వ్యవస్థ మార్పును కోరి ముందుకు సాగుతుండటం గమనార్హం. గత కొంతకాలం క్రితం పాయలుగా విడిపోయినటువంటి అరుణోదయ ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్యత అవసరాన్ని గుర్తించి తిరిగి ఒకటవుతుండడం శుభపరిణామం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5వ తారీఖున జరిగే విలీన సభకు కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, పోకల మైసయ్య, విజయ్, వీరబాబు, సురేష్, నాగేష్, రవితేజ, సైదులు, ఖాసిం, గోపి తదితరులు పాల్గొన్నారు.



### చౌటుప్పల్ కిరాణం అసోసియేషన్

# నూతన అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములకొండ నందు సర్వసభ్య సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఢిల్లీ శంకర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. సభ్యులందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన చౌటుప్పల మండల అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన అధ్యక్షులు కామిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... చౌటుప్పల మండల వ్యాప్తంగా కిరాణా అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కారానికై నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. వారి ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో గోశిక సత్యనారాయణ, వీసం చంద్రారెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, కామిశెట్టి భాస్కర్, తడకమళ్ళ శ్రీనివాస్, మంచి కంటి రమేష్, కృష్ణమూర్తి, వీరోజి ప్రభాకర్, ఉప్పల కృష్ణ, మహేందర్ రెడ్డి, వెంకట్, నర్సయ్య, శ్రీను, నరసింహ, రాజు,వెంకన్న తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ పునః ప్రతిష్ట



హాలియా, మేజర్‌న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా శ్రీ స్వామి వారి శిలా ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి వారి శిలా ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మరియు పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవస్థాన కమిటీ సభ్యులను బుసిరెడ్డి పాండురంగారెడ్డి అభినందించడం జరిగింది. పాండురంగారెడ్డిని సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. తదనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ట్రస్ట్ చైర్మన్ పిట్టల శంకర్, గౌరవ అధ్యక్షులు ముజ్జా శ్రీహరి, దేవస్థాన అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, ఉపాధ్యక్షులు శేఖర్ రాజు, సైదులు, కార్యదర్శులు జంపాల అనంతయ్య, కార్యవర్గ సభ్యులు పల్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, ఇరుమాది రవీందర్ రెడ్డి, 6టివి పాతనబోయిన సురేష్, అబ్దుల్ కరీం, ఇస్రం లింగస్వామి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో భారతీయ జనతా పార్టీ పురపాలిక, మండల అధ్యక్షుల కడారి కల్పన ఐలయ్య యాదవ్, కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సబ్బండ వర్గాలకు సంతోషకరమైనటువంటి విధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్,పోలోజు శ్రీధర్ బాబు, దిండు భాస్కర్, పబ్బు వంశీ, బుడ్డ సురేష్, పెద్దగొని జంగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ స్వామివారి గుడి శంకుస్థాపన





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరిగుట్టలో భక్త మార్కండేయ గుడి శంకుస్థాపన ఉదయం 11: 52 ముహూర్త సమయంలో యాదగిరిగుట్ట లోని పద్మశాలి సంఘం ఆవరణలో శ్రీ భక్త మార్కండేయ గుడి శంకుస్థాపన జరిగినది. యాదగిరిగుట్ట పట్టణ, వివిధ గ్రామాల నుండి హైదరాబాదు నుండి అనేకమంది భక్తులు పాల్గొన్నారు. ఇట్టి మార్కండేయ గుడి శంకుస్థాపనకు దాతలు విరాళాలు ఇచ్చినారు. కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి మెరుగు మధుసూదన్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి భాస్కర్, కుసుమ రాజు, గుర్రం వసంత, గొర్ల జ్యోతి, భీమనపల్లి లక్ష్మీనారాయణ, మెరుగు అనిల్ బాబు, మిరియాల కృష్ణ, వల్లకాటి సురేష్, అఖిల భారత పద్మశాలి అన్న సత్రం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శిలు రచ్చ శ్రీనివాస్, చిక్క దేవదాసు కోశాధికారి బడుగు మల్లేష్, కార్యవర్గ సభ్యులు గంజి సూర్యనారాయణ, కోడూరు రాజు, ధర్మకర్తలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరో వార్షికోత్సవం పురస్కరించుకొని లక్కీ డ్రా

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని ఎం ఎం మొబైల్స్ షో రూమ్ లో సంక్రాంతి దసరా దీపావళి నూతన సంవత్సర సందర్భంగా షోరూం ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకొని లక్కీ డ్రా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ లక్కీ డ్రా లో సుమారు 50 మంది కూపన్లు కొనుగోలు చేశారు. సోమవారం లక్కీ డ్రాను షోరూం యజమాని సొప్పరి శంకర్ సమక్షంలో డ్రాను తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరో వార్షికోత్సవం సందర్భంగా సుమారు 40 రోజుల నుండి మొబైల్ కొనుగోలుదారులకు బహుమతులు ఇద్దామను ఆలోచనలో లక్కీ డ్రాను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని కస్టమర్లు వినియోగదారులు ఇట్టి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. ప్రథమ బహుమతిగా ఆనగంటి సౌజన్య ఎలక్ట్రిక్ వాహనం గెలుపొందారు. ద్వితీయ బహుమతిగా 43 ఇంచెస్ టీవీ గెలుపొందారు.తృతీయ బహుమతిగా వి శాన్విక సౌండ్ బార్ గెలుపొందారు. పార్టిసిపేషన్ బహుమతులుగా 25 మందికి ఇయర్ బర్డ్స్,25 మందికి బ్లూటూత్ నెక్ బ్యాండ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లింగస్వామి శివ తదితరులు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన ఊరిపక్క వెంకమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నామపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నాగేష్ మృతురాలి అంత్యక్రియల కోసం 5000 అందజేశారు. అదేవిధంగా శివన్నగూడ మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్ 5000, అయితగోని యాదగిరి గౌడ్ 5000, ఏరుకొండ అబ్బయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతిమయాత్రలో సీనియర్ నాయకులు లపంగి బిక్సమ్, గ్రామశాఖఅధ్యక్షులు అయితగోని అశోక్ గౌడ్, అయితగోని గణేష్ గౌడ్, దొడ్డి శ్రీనివాస్, మౌలాలి, ఊరిపక్క ముత్యాలు, అయితగోని రఘు, నరసింహ, అయితగోని, రాఘవేంద్ర, యాసీన్, శివ, లపంగిసాయి కుమార్, ఏరుకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ పేరుతో మోసం చేస్తున్న

# శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలకు గ్రౌండ్ రిపోర్ట్ లేకుండా అనుమతి ఎలా ఇచ్చారని, యాజమాన్యం కార్పొరేట్ పేరుతో మోసం చేస్తుందని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ అన్నారు. సోమవారం శ్రీ చైతన్య పాఠశాలపై ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మోత్కూర్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలకు నిర్మాణంలో ఉన్న భవనంనకు అనుమతి ఇచ్చారని, కనీస వసతులు కూడా లేవని ఆరోపించారు. కార్పొరేట్ తరహాలో విద్య బోధిస్తామని, ఐఐటి పేరు కరికులంతో ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు.విద్యా అర్హత లేని అధ్యాపకులచే ఐఐటి బోధిస్తున్నారని, విద్యార్థులను మోసం చేస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ పూర్తి కాక ముందే ఫీజులు తీసుకుంటున్నారని, వసంత పంచమి పేరుతో వచ్చే సంవత్సరం అడ్మిషన్లు కూడా ఇప్పుడే తీసుకున్నారని, కనీ విని ఎరుగని రీతిలో ప్రజల్ని మోసం చేస్తున్నారని వాపోయారు. స్థానిక విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ప్రవేశ సమయంలో నమ్మించి నేడు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి 7000 నుండి 10000 రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకొచ్చారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఈ పాఠశాలను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని సంబంధిత డీఈఓ,ఆర్జెడి పై న్యాయస్థానాల్లో ఒత్తిడి తీసుకొచ్చి విద్యా చట్టాన్ని కాపాడుతమని తెలిపారు. సామాన్యులకు అందరికీ ఒకే రకమైన విద్య అందేలా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల రాజకీయ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కోమటి అనిల్, జంపాల సాయి, పందుల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ఘనంగా వసంత పంచమి వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మిల ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘ మాసంలో వచ్చే శుక్ల పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తారనీ, చదువుల తల్లి సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజించడంతోపాటు నది స్నానం, కుంభమేళాలో రాజ స్నానం ఆచరించడం జరుగుతుందని వసంత పంచమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మహమ్మద్ మథిన్, యశ్వంత్, రమేష్, సౌమ్య, రాజేశ్వరి, నవ్య, మౌనిక, ప్రియాంక, సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి మాత పూజలు నిర్వహించారు. పూజారి మోత్కూర్ ప్రదీప్ శర్మ నిర్వహిం చిన సరస్వతి పూజలో భాగంగా చిన్నారులకు శ్రీకారం (అక్షరాభ్యాసం) నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.కవిత, ప్రిన్సిపాల్ బి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ గౌతమి స్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్. ఆధ్వర్యంలో సోమవారం వసంత పంచమి పర్వదినాన, నూతన అడ్మిషన్లు ప్రారంభించి పురోహితులచే సరస్వతీ చిత్రపటానికి ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజలో పిల్లలతో నూతన అక్షరాభ్యాసం వైభవంగా చేయించి. అక్షరాభ్యాసం గురించి వివరించారు. కళలకు, సంగీతానికి, విద్యకు, దేవత సరస్వతి మాత అని తెలియజేశారు. సకలవిద్య స్వరూపిణి, పరాశక్తి, జ్ఞానప్రదాయని, శ్రీ సరస్వతి దేవిని పిల్లలకు పెద్దలకు పురోహితులు తెలియపరిచారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని పాటిమీది ఆంజనేయస్వామి గుడినందు గల సిటీ మోడల్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మారేపల్లి గోదాదేవి మాట్లాడుతూ విద్యార్థులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామానుజ చార్యులు, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో



వసంత పంచమిని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. సరస్వతి మాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో సుమారు 211 మంది బాలబాలికలు పాల్గొని అక్షరాభ్యాసంలో పాలు పంచుకున్నారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మమ్మలు తాతయ్యలు, నానమ్మలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలందరూ అత్యున్నత స్థాయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావు, శివరాణి శ్రీదేవి మంజుల జ్యోతి కొండమ్మ లోవ కుమారి సుమలత స్వరూప భార్గవి శ్రీవాణి నీరజ స్వప్న అంజలి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

***గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాలు***



చౌటుప్పల పురపాలిక కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరస్వతీదేవికి వేద పండితులచే పూజలు నిర్వహించి చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీదేవి విద్యార్థులకు విద్యాబుద్ధులను చేకూర్చి విద్యాలయాలు సరస్వతి నిలయాలు కావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ లక్ష్మి మాట్లాడు తూ ఈ సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఆ సరస్వతీదేవి కరుణాకటాక్షాలు సిద్ధించి మంచి విజయాన్ని చేకూర్చాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొని భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవి ఉపాసన చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి విద్యానిలయంలో సోమవారం వసంత పంచమి, చదువుల తల్లి సర్వసతిదేవి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యానాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తమ పిల్లలతో విచ్చేశారు. ఉదయం వినాయకస్వామి, సరస్వతి దేవి దేవతామూర్తులకు వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథిగా పాత్కమూరి శ్రీనివాస్ రావు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి హోమాలు నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లిదండ్రుల గోత్ర నామాలతో పూజలు చేసి వాసవి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన పలకలపై ఓం నమఃశ్శివాయ అంటూ మూడుసార్లు రాయించి పిల్లలచే దిద్దించారు. అనంతరం బాసర శ్రీజ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో చేయించిన కుంకుమ అమ్మవారి ఫోటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్ రెడ్డి, గార్లపాటి వెంకటయ్య, శ్రీధర్, గుండా రమేష్, ప్రభాకర్, హైమావతి, వెంకట్‌రెడ్డి, నరేంద్రరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, సభ్యులు పాల్గొన్నారు.



# నేడే శ్రీ భద్రావతి దేవి భావన ఋషి స్వామి కళ్యాణం





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం గణపతి పూజ, ద్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు గోషిక నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావన ఋషిలు మాట్లాడుతూ రేపు శ్రీ భద్రావతి దేవి భవనఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి వెంకటేశం, పూర్ణ చందర్, జనార్ధన్, యాదగిరి, రఘునాథ, రామకృష్ణ, హరికృష్ణ, బిక్షపతి, పురుషోత్తం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది అందుబాటులో ఉండాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : పట్టణ ప్రజలకు మున్సిపల్ సేవలు అందించేందుకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్సులు 100 శాతం వసూలు చేయవలెనని అన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్ మాదిగ మాదిగ

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంకాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్‌ను ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల సమాఖ్య) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని సోమవారం హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎంఈఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులకు, ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల పోస్టర్ ఆవిష్కరణ



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : ఎస్సీవర్గీకరణ పై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన సభను విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి చౌరస్తాలో ఎమ్మార్పిస్ నాయకులూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి ఉమ్మడి నల్గోండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగలు పెద్ద ఎత్తున ప్రతీ ఇంటినుండి డప్పు తీసుకొని స్వచ్చందంగా హైదరాబాద్ కు వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిస్ ఉమ్మడి జిల్లా నాయకులు కందుకూరి శ్రీను మాదిగ ,సరేష్ మాదిగ,రవి మాదిగ,శ్రీకాంత్, ఎల్లయ్య, వెంకన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్యలు పాల్గోన్నారు.

**చివ్వెంల :** మండల కేంద్రంలో లక్ష డప్పులు వేల గొంతులు గోడపత్రిక ఆవిష్కరణ



సోమవారం చివ్వెంల మండల అధ్యక్షుడు కొంగల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ, సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జి ముల్కలపల్లి రవి మాదిగ మాట్లాడారు. మహాజననేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేలాది గొంతులుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ సంకకు డప్పుకు వేసుకొని హైదరాబాద్‌కి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, కళాబృందం సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి గంట బిక్షపతి మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు గుర్వయ్య, రాములు, నగేష్, కన్నయ్య, అమ్మయ్య, నాగేందర్, నాగరాజు, నవీన్, కృష్ణ, శ్రీకాంత్, రామకృష్ణ, జాని, పృధ్వి పాల్గొన్నారు.

**మునుగోడు :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మునుగోడు మండల కమిటీ



ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఏకీభవిస్తూ ఏబిసిడి వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావం తెలిపి త్వరలోనే వర్గీకరణ చేయాలన్నారు. ఈనెల 7వ తారీఖున హైదరాబాద్ నగరం నడిబొడ్డులో జరగబోయే కార్యక్రమానికి నాంది పలికిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన విజయభేరి సభకు మాదిగ మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాది గ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పందుల మల్లేష్, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్,దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరమేష్, మాజీ ఎంపీటీసీలు పందుల భాస్కర్,భీమనపల్లి సైదులు,పృథ్వి దినపత్రిక సంపాదకులు పగడాల నాగయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి యాదగిరి, పందుల నరసింహ, పందుల రాజేష్, ఇరుగు బాలస్వామి,పందుల వీరేశం, ఏర్పుల శ్రీను, పందుల పాండరి, చిలుముల రావణ్,దుబ్బ విజయ్ భాస్కర్,ఏర్పుల గిరి, పందుల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** మండల కేంద్రంలో లక్షల డబ్బులు వేల గొంతులు గోడ పత్రిక



ఆవిష్కరణ మండల అధ్యక్షులు మారపాక గిరి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎమ్.ఎస్.పి ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య మాదిగ మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న లక్షల డబ్బులు వేల గొంతులుగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ సంకకు డబ్బు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గాదెప్పాక కోటేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బ్రహ్మం, మండలంలోని సీనియర్ నాయకులు దున్న ఈదయ్య, పోలేని విజయ్, మామిడి పెదులు, పోలే వెంకన్న, మామిడి వెంకటయ్య, పోలేని వెంకటేష్, గోసంగి బాబు, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా అధికార ప్రతినిధి



ఏపూరీ రాజు మాదిగఆధ్వర్యంలో హుజూర్‌నగర్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరగనున్న లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల మహాసభ గోడపత్రికల సోమవారం విడుదల చేశారు. మహాసభకు పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబుమాదిగలు హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగేబోయే లక్ష డబ్బులు వేల గొంతుకలు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కానీ విని ఎరుగని రీతిలో హైదరాబాద్ నగరంలో జరిగే మహా సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయడం కోసం మాదిగ, ఉప కులాల ప్రజలు డప్పు సంకనేసుకుని ఊరికి ఒక బస్సు తీసుకుని కోదాడ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ పై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మంత్రివర్గంలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాము మాదిగ, గంధం పాండు, చీమ శ్రీనివాస రావు, కర్ల కాంతారావు, పడిశాల రఘు మాదిగ, బంక వెంకటరత్నం, ఏపూరి సత్యరాజు మాదిగ, కర్ల విజయరావు మాదిగ, కొత్తపల్లి అంజయ్య మాదిగ, బొడ్డు కుటుంబరావు, రావి స్నేహలత చౌదరి, పాతకోట్ల నాగరాజు ఆరు మండలాల అధ్యక్షులు మిట్టగనుపుల మోషయ్య మాదిగ, కొండపల్లి బిక్షం, వల్లభట్ల వంశీ, కుడుముల వెంకట్, పాల్గొన్నారు.

**హాలియా :** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్ష డపూలు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ప్రపంచానికి మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ గార్లపాటి ప్రసాద్ మాదిగ అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోనీ ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతులో మహా వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు గార్లపాడు ప్రసాద్ మాదిగ, ఎడవల్లి సోమశేఖర్, కొండల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ "నాయకులు బూడిద విజయ్, బందిరి చిన్న సైదులు, నకరికంటి సైదులు గార్లపాటి చిన్న శేఖర్, ఉద్యోగ సంఘం నాయకులు మామిడి శంకర్, గార్లపాటి శ్రీనివాసు, తక్కెళ్ళపల్లి సైదులు, ఎడవెల్లి రంజిత్. విజయ్, మధు, రాజు అందుగుల రాజి, శ్రీరాములు, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.





**మోతే :** హాలో మాదిగ ఛలో హైదరాబాద్ ప్రతి ఒక్క మాదిగ బిడ్డలందరు వేయిగొంతులు లక్ష డప్పులు సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చాట్ల మధు మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోయే వేయి గొంతులు - లక్ష డప్పులు దండోరా సాంస్కృతిక, మహా ప్రదర్శన విజయవంతానికై మహిళలు, మాదిగ సామాజిక వర్గాలు పెద్ద ఎత్తున తరలి వచ్చి.. హైదరాబాద్ దద్దరిల్లేలా సభను విజయవంతం చేయాలని కోరారు.

# వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆపదలో ఉన్నవారికి అపన హస్తం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలంలోని బేతావోలు గ్రామంలో ఆపదలో ఉన్న వారికి అపన హస్తం అందిస్తున్న బిటిఎల్ ఎంటర్టైన్మెంట్ వాట్సప్ గ్రూపు ద్వారా ఆపదలో ఉన్నవారికి ఆపన హస్తం అందిస్తూ ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ బేత వోలు గ్రామ ఎంటర్‌టైన్‌మెంట్ గ్రూప్ వారు మంచికి మానవత్వానికి విలువల్ని అందించిన మన రణబోయిన మహేష్ కోసం సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు గ్రూప్ అడ్మిన్‌లు బెక్కం వెంకటేష్ వీరబాబు భరత్ ఎస్ కే నాగుల్ నవీన్ లు మాట్లాడుతూ మేము పంపిన వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం వాట్సాప్ గ్రూప్ పని చేస్తుందని అన్నారు వాట్సాప్ గ్రూప్‌లో పెట్టిన ఫోటో మెసేజ్ ద్వారా రాన బోయిన మహేష్ కుటుంబానికి 28 వేల తొమ్మిది వందల రూపాయలు అందజేయటం జరిగినది ప్రతి ఒక కుటుంబానికి మా వాట్సాప్ గ్రూప్ ద్వారా సహాయక సహకారాలు ఉంటాయని గ్రూపు వారు బేతవోలు గ్రామం తరపున ప్రతి ఒక్కరికి పాదాభివందనాలతో అభినందనలు తెలియజేశారు.

# క్రికెట్‌లో రాణిస్తున్న మన బేతవోలు వాసి మామిడి నరేష్



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన మామిడి నరేష్ హైదరాబాద్‌లో జరిగిన సిటీ కప్ క్రికెట్‌లో దిల్‌సుఖ్‌నగర్ తరపున క్రికెట్లో అత్యద్భుతంగా ఆడి ఫైనల్ మ్యాచ్లో సికింద్రాబాద్ మీద 125 పరుగులు చేసి విజయం సాధించారు. 20 బాల్స్ 52 రన్స్ 2 ఓవర్స్ 4 వికెట్స్‌తో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ టోర్నమెంట్లో మామిడి నరేష్ రావడం చాలా ఆనందంగా ఉందని గ్రామవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లోన్ సెటిల్‌మెంట్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

## మేనేజర్ దేవేందర్




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మొండి బకాయిలతో ఇబ్బంది పడుతున్న రుణదారులకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణ విముక్తి పొందే అవకాశం ఉందని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ దేవేందర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. లోన్ సెటిల్మెంట్ మేళా ఈనెల 28వ తారీకు వరకు మాత్రమే ఉందని రుణదారులు ఖాతాదారులు గమనించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# క్యాన్సర్ చికిత్సలో ప్రొఫెషనలిజం ముఖ్యం

- నేడు ప్రపంచ క్యాన్సర్ దినం
- డాక్టర్ నాగేంద్ర పర్వతనేని సీనియర్ కన్సల్టెంట్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి కిమ్స్ ఆస్పత్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): క్యాన్సర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోగి శారీరక ఆరోగ్యం, భావోద్వేగ, సామాజిక, మానసిక శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. క్యాన్సర్ నిర్ధారణ కాగానే జీవితం అనిశ్చితిగా ఉంటుందని, లేదా మరణిస్తామన్న భయాన్ని రేకెత్తిస్తుంది. ఇది రోగి, వారి కుటుంబసభ్యుల్లో విపరీతమైన ఆందోళనకు దారితీస్తుంది. దీనివల్ల షాక్, అపనమ్మకం, విచారం, కోపం లేదా తమ భవిష్యత్తుపై నియంత్రణ లేకపోవడం వల్ల నిస్సహాయత రూపంలో బయటపడుతుంది. సాధారణంగా శస్త్రచికిత్స లేదా కీమోథెరపీ లేదా రేడియేషన్ లాంటి చికిత్సతో రోగికి ఎదురయ్యే శారీరక సవాళ్లు దీని తర్వాత ఉంటాయి. చికిత్స తర్వాత శారీరక సమస్యలు, నొప్పి లేదా మొత్తం జీవన నాణ్యతలో తగ్గుదల లాంటి దుష్ప్రభావాలు ఉండచ్చు. చికిత్స ఖర్చు, సామాజిక సంబంధాల్లో ఉండే ఒత్తిడి లాంటివి కూడా కొంత భయపెడతాయి. క్యాన్సర్ చికిత్స ఖరీదైనది. ఆరోగ్యబీమా లేకపోతే పెద్ద ఆర్థిక భారం కావచ్చు. చికిత్స చాలాకాలం ఉంటుంది. రోజువారీ జీవనానికి ఆటంకాలు కలిగించడం, సమాజంలో ఎలా చూస్తారనే ఆందోళన కారణంగా కుటుంబం, స్నేహితులలో బంధాలను కూడా ఇది దెబ్బతీస్తుంది. ఈ సవాళ్లు చాలావరకు ఒంటరితనం, అనిశ్చితికి దారితీస్తాయి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు నైపుణ్యం ఉండడం మాత్రమే సరిపోదు. రోగి శారీరక, మానసిక, సామాజిక అంశాలనూ పరిష్కరించే ప్రొఫెషనలిజం ఉండాలి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు కరుణ, సహానుభూతి ఉండాలి. స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులతో సహా చాలామంది వైద్య సిబ్బందికి క్యాన్సర్ చికిత్స చేసే జ్ఞానం,నైపుణ్యం, అనుభవం ఉంటాయి. చాలామంది సాక్ష్యాల ఆధారిత చికిత్సలు చేస్తారు. ఇది చాలా ప్రభావవంతమైనది. అదే సమయంలో రోగి ఆలోచనలను అర్థం చేసుకోవడం వైద్యులకు చాలా ముఖ్యం. రోగి ఆందోళన ఏంటన్నది తెలుసుకోవడం, వాటిని సున్నితంగా..గౌరవంగా పరిష్కరించడం అవసరం. చికిత్స నిర్ణయాలు, ప్రాధాన్యతలలో వైద్యుడు రోగి ఆలోచనలను గౌరవించాలి. రోగి వ్యక్తిగత గోప్యతను ఎప్పుడూ కాపాడాలి. చికిత్సాకాలం అంతటా రోగి, వాళ్ల కుటుంబంతో స్పష్టమైన, నిజాయితీతో కూడిన కమ్యూనికేషన్ చాలా ముఖ్యం. వయస్సు, లింగం, జాతి, సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రోగులందరినీ హుందాగా, గౌరవంతో చూడాలి. భీమా కవరేజి ఉందా, లేదా సొంత డబ్బు ఖర్చుపెడుతున్నారా అనేది కూడా గమనించాలి. దీర్ఘకాలంలో అయ్యే ఖర్చు గురించి రోగి, కుటుంబంతో చర్చించాలి, బడ్జెట్ రూపకల్పన అవసరం. రోగి ఆర్థిక, సామాజిక నేపథ్యాన్ని బట్టి.. వైద్యుడు చికిత్స చేయాలి. అనవసరంగా ఖరీదైన పరీక్షలు, మందులు సూచించకూడదు. ఆకలితో ఉన్న వైద్యుడు ఎక్కువ సూచిస్తాడని చెబుతారు. వైద్య చికిత్స వల్ల పడే ఆర్థికభారం గురించి వైద్యుడు ఎల్లప్పుడూ ఆలోచించాలి. కొంతమంది వైద్యులు ఖరీదైన మందులు లేదా అనవసరమైన పరీక్షలను సూచించడం ద్వారా వారికి వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు కలగొచ్చు. ఇందుకు చాలా కారణాలు ఉంటాయి. కొందరు వైద్యులు తర్వాత వచ్చే సమస్యల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, తమపై కేసులు నివారించడానికి ఎక్కువ పరీక్షలు రాస్తారు. మరికొందరు ఆర్థిక ప్రయోజనాల కోసం అలా చేస్తారు. అనవసరమైన పరీక్షలు, మందులను సూచించడం ద్వారా వైద్యులు చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది రోగికి సేవ చేయడానికి లంచం తీసుకోవడం లాంటిదే అవుతుంది. రోగి చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యమిచ్చే వైద్యుల మనస్తత్వం దురాశ వల్ల కావచ్చు. నైతిక సూత్రాలు లేకపోవడం వల్ల అలాంటి వైద్యులు డబ్బుకు లొంగిపోతారు. వారిలో కొందరు తమ చర్యలను సమర్థించుకోవచ్చు. చికిత్స వల్ల ఆర్థిక భారం ఉన్నా..కొన్నిసార్లు ఖర్చులు ఆరోగ్య ప్రయోజనాలను మించిపోతాయని కొంతమంది వైద్యులు రోగులకు.కుటుంబాలకు సలహా ఇస్తారు . రోగి, వాళ్ల కుటుంబానికి చికిత్స సమాచారం, వారి ఎంపికలు, ఖర్చు గురించి పూర్తి సమాచారం ఇవ్వాలి. చికిత్స ఆరోగ్యాన్ని అందించడం కంటే సంపదను లాక్కుంటుంది అనిపించకూడదు.రోగి ఏం చేయాలి? రోగులు తమ ప్రతి అపాయింట్మెంట్ కంటే ముందు తమ పరిస్థితి, అందుబాటులో ఉన్న చికిత్స పద్ధతులను పరిశోధించాలి. ఆ తర్వాత చికిత్స ప్రణాళిక లేదా ఖర్చు గురించి అనుమానం వస్తే.. వారు సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలి. రోగి వద్ద తన చికిత్స రికార్డులు ఎప్పుడూ ఉండాలి. డాక్టర్ హడావుడిగా ఉన్నారనిపిస్తే, తమ ఆందోళనలను పట్టించుకోకపోతే అప్పుడు మీరు వేరే వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం. వైద్యుడు దుష్ప్రవర్తన లేదా అనైతిక ప్రవర్తనకు పాల్పడితే, నియంత్రణ అధికారులకు లేదా మెడికల్ బోర్డుకు ఫిర్యాదు చేయవచ్చని కుటుంబసభ్యులు తెలుసుకోవాలి. తోటి వైద్యులు కూడా, అలాంటివి గమనిస్తే వెంటనే ఫిర్యాదుచేయాలి. చెడ్డ వైద్యులను పట్టుకోవడం కష్టం, కానీ రోగికి మంచి వైద్యం అందుతుందని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. కొందరు వైద్యులు మానిప్యులేటివ్ కౌన్సెలింగ్ పద్ధతుల ద్వారా దుర్వినియోగం, మరణాలకు జవాబుదారీతనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించవచ్చు. కొన్నిసార్లు వైద్య రికార్డులను తారుమారు చేయొచ్చు లేదా తప్పుడు విషయాలు సృష్టించడానికి, సాక్ష్యాలు దాచడానికి ఇతర వైద్యులతో కలిసి కుట్ర చేయవచ్చు. అవకతవకలు జరిగినట్లు అనుమానం వస్తే న్యాయ సలహా తీసుకోవడం ముఖ్యం. రోగి అవసరాలు, క్లినికల్ మార్గదర్శకాలు, వారి నైతిక సూత్రాలను కలిగి ఉన్న వైద్యుడి నిర్ణయ ప్రక్రియను చాలాఅంశాలు ప్రభావితం చేస్తాయి. ఏదేమైనా, ప్రొఫెషనలిజానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, చాలామంది క్యాన్సర్ రోగులు, వాళ్ల కుటుంబాల జీవితాలను వైద్యులు గణనీయంగా మార్చగలరు. అత్యంత సంక్లిష్టమైన క్యాన్సర్ వల్ల ఎదురయ్యే సవాళ్లను గౌరవం, ఆశతో నావిగేట్ చేయడంలో రోగులకు సహాయపడటానికి ఆసుపత్రుల సుపరిపాలన చాలా ముఖ్యం.

## అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ క్యాన్సర్ టీకా డ్రైవ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 2025: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) సందర్భంగా, అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత హెచ్పీవీ టీకా డ్రైవ్ను ప్రారంభించాయి. ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి నెలంతా జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహిళలకు ఉచితంగా హెచ్పీవీ టీకాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్లోని అనాథ బాలికలకు కూడా ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, సర్వికల్ క్యాన్సర్ను పూర్తిగా నివారించేందుకు టీకాలు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం అని తెలిపారు. క్యాన్సర్ పై అపోహలను తొలగించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమని అన్నారు. సినీ నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగం కావడం గర్వంగా ఉంది. క్యాన్సర్ను ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్, హీమాటో ఆంకాలజిస్ట్



బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ నిపుణురాలు డాక్టర్ పద్మజా లోకిరెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆంకోసర్జన్ సార్కోమా స్పెషలిస్ట్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత టీకా డ్రైవ్ ద్వారా క్యాన్సర్ను ముందుగా గుర్తించి నివారించేందుకు అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఖైరతాబాద్ నియోజకవర్గం లోని బంజర హిల్స్ డివిజన్ రోడ్ నెంబర్ 11 ఉదయ్ నగర్ బంజారాహిల్స్ లో వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకుల తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రమణ , నజీర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/హైదరాబాద్**



## సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఆలయానికి పోటెత్తిన భక్తజనం

### ఆలయ ఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :వసంత (శ్రీ) పంచమి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సోమవారం ఉదయం 4.30 ని.లకు శ్రీ సరస్వతి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము సామూహిక అక్షరాభ్యాసములు, అన్నప్రాసనలు నిర్వహించడం జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు వారి చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకోవడం కొరకు దేవస్థానమునకు విచ్చేయగా ఆలయ అర్చకులు వారిచే అక్షర స్వీకార పూజలు నిర్వహించడం జరిగినది. అక్షరాభ్యాసముల వద్ద భక్తులకు ఎండల నుండి ఉపశమనం కొరకు టెంట్లు వేసి సౌకర్యవంతముగా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య ఆధ్వర్యములో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది భక్తులకు సౌకర్యవంతముగా అక్షర స్వీకార కార్యక్రమము నిర్వహించారు.

## కుల గణన జరగలేదు, ఐదు శాతం లేని శూద్రులకు,10శాంతం, 54 శాంతం ఉన్న బీసీలకు ఏమిస్తారు, రెడ్డి రిజర్వేషన్లా ఇవి, ఇదెక్కడి రాజ్యాంగం మాలమహా నాడు.జాతీయ అధ్యక్షులు. శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాజ్యాంగలో లేని, విదేశి కులాలను దేశంలోకి పంపిస్తున్న ఆర్ ఎస్. ఎస్, భావజాలంతో మోడీ రిజర్వేషన్ లను అగ్రకుల సామాజికవర్గాలకు రిజర్వేషన్ లు కట్టబెట్టడం ఒప్పుకోమని. అసలు రాష్ట్రంలో కుల గణన జరగలేదని తూతూ మంత్రంగా మమ అనిపించి కుల గణన చేశామని చేతులు దులు పుకుంటున్న ప్రభుత్వం, కులాల వారీగా లెక్కలు ప్రకటించాలని శ్రీకృష్ణ డిమాండ్ చేసారు. రాజ్యాంగలో అగ్రకులకు చోటు లేదని పంబ్బతి గుర్తు చేశారు. కుల శాస్త్రీయత లే కుండా 5 శాంతం లేని సూద్ర కులాలకు, 10 శాంతం రిజర్వేషన్ లు ప్రధాని మోడీ ఎలా ఇచ్చారని, బీసీ ముసుగులో దేశాన్ని మోసం చేస్తున్న, ప్రధాని ఆటలు ఇక సాగవని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఎండ గట్టారు. 5శాతనికి మించి లేని అగ్రకులాలను 10శాతం గా చూపిస్తూ, 24 శాతంగా ఉన్న ఎస్సిలను 17 శాతనికి నికి పరిమితం చేసి, 60శాతం ఉన్న బీసీ లను, గిరిజనులను తక్కువ చేసి ప్రభుత్వం నివేదిక ఇవ్వడం వెనుక రాజకీయ కుట్రలు ఉన్నాయని ఈ కుల గణన పూర్తిగా అసంబద్ధమని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా ఆరోపించారు. ఈ సర్వే అగ్రకుల నాయకులు చేయించి నట్లు గా ఉందని దీని వెనుక భారీ కుట్రలు ఉన్నాయని దీన్ని ఎట్టి పరిస్థితి లో ఒక సామజిక బాధ్యత కలిగిన సంఘం గా మాల మహానాడు ఒప్పుకోదని శ్రీకృష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ జనాభా కంటే వంద రెట్లు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన అగ్రకుల నాయకులు తమ జనాభా ను ఎక్కువ చూపించి రాబోయే ఎన్నకల్లో లబ్ది పొందే విధంగా ఈ సర్వే చేయించారని గుర్తు సేనా సారు.

# కేంద్రబడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసన



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కెటాయించకపోవడం నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టి నాయకులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి,అంబెద్కర్ విగ్రహానికి వినితి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టి నాయకులు,కార్యక్రర్తలు తదితరులు పాల్గోన్నారు.

**సూర్యాపేట :** బడ్జెట్ కేటాయింపులో కార్మిక, కర్షకులకు, పేద ప్రజల నడ్డి విడిచి బడా




కార్పోరేట్ శక్తులకు బరోసానిచ్చిందని, వేతన జీవులకు ఎలాంటి బడ్జెట్ కేటాయించ లేదని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవన్ సిపిఐ కార్యాల యంలో రిక్షా కార్మికుల యూనియన్ అత్యవసర సమావేశం పెండ్ర కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దంతాల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పేద ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తుల ఉడిగం చేసే విధంగా ఉందని దేశ సమ్మిళిత వృద్ధిని ఏ మాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. ఈ బడ్జెట్ కార్మిక, రైతు, పేద వర్గాలకు అన్యాయం చేసేలా ఉందని విమర్శించారు. వ్యవసాయ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరపలేదని పేదవాళ్ళు మరింత పేదవాలుగా, సంపన్నులు మరింత సంపన్నుగా చేసే బడ్జెట్ అని ఉపాధి హామీకి నామమాత్రము కేటాయింపులు చేశారని అన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించి భవిష్యత్తు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటియూసి ప్రాంతీయ గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, రిక్షా కార్మికులు బండ్ల హనుమంతు, వాడపల్లి శ్రీను, బానోత్ రంగా, రాము, గ్రాబియల్, లక్ష్మయ్య, కోటయ్య, గూడెలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని ,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ,అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మెడ్స్‌లో మెగా ప్లేస్‌మెంట్స్ డ్రైవ్






చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని స్థానిక మీట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో సినార్జం కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవును నిర్వహించడం జరిగినది. ఈ ప్లేస్‌మెంట్స్‌లో 7 మల్టీ నేషనల్ కంపెనీలు జెకె టైర్స్ టీవీఎస్ బ్రేక్స్ ఇండియా మెయిల్ గెస్ట్ స్టాంపు ఐ ఎక్స్ ఆర్ రాయల్ ఎన్ఫీల్డ్ పాస్వర్టేక్ హెచ్ఆర్ కంపెనీల సభ్యులు విద్యార్థులను వివిధ కంపెనీలకు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసినారు ఈ మెగా ప్లేస్మెంట్ డ్రైవులకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి వివిధ ఇంజనీరింగ్ కాలేజీల నుండి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్లేస్మెంట్స్‌కు సుమారుగా సుమారుగా ఏడు కంపెనీలకు 327 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు ఎంపిక అయిన విద్యార్థులను కరస్పాండెంట్ సెక్రెటరీ మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మన్ మధిర గౌతం రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చిర్ర కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, అధ్యాపకులు వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులను అభినందించారు.

# చల్లూరు గోశాలలో జరుగుతున్న అక్రమాల పై డీసీపీకి ఫిర్యాదు

## - నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

## బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహాయోగ్ గోశాలలో నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలను సందర్శించుటకు వచ్చే గో ప్రేమికులను ఎవరిని గోశాలలోకి అనుమతించడం లేదు సేవ పేరుతో గోమాఫియాకు పాల్పడుతున్నారని, అనుమానాలు బలపడుతున్నాయి అక్కడ ఉన్నటువంటి గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అక్రమ రవాణా చేస్తూ పలుమార్లు పట్టు పట్టుబడినా కూడా వారి వ్యవహార శైలి మారడం లేదని ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గోరక్షకులు మరియు పోలీసులు పట్టుకున్న గోవులను ఈ చల్లూరు గోశాలకు తరలిస్తున్నారు. కానీ వారు గోప్రేమికులకు మరియు రైతులను గోవులను వితరణ చేయడం లేదు. వారు వారి యొక్క ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గో ఆక్రమాలకు పాల్పలడుతుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈ గోశాలపై విచారణ జరిపి చట్టరిత్య చర్యలు తీసుకోవాలని సోమవారం డీసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోకల సందీప్, విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్, లీగల్ సెల్ కన్వీనర్ వేణు, విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్, బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్, పట్టణ కన్వీనర్ నమిల నవీన్, రెడ్డబోయిన బాలరాజు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు 6000పెన్షన్ ఇవ్వాలి

## తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు నెలవారి పెన్షన్ 6000 ఇస్తామని చేసిన వాగ్దానం ప్రకారంగా ఇవ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహి స్తున్న దివ్యాంగులకు సంఘీభావం తెలియచేసి మాట్లాడినారు. ఇస్తామని చెప్పి అధికారానికి వచ్చి సంవత్సరం దాటినా ఇంతవరకు ఇవ్వలేదని. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టే దివ్యాంగులను కూడా మోసానికి గురి చేసిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం దివ్యాం గులకు ఇచ్చిన హామీ ప్రకారం 6000పెన్షన్ ఇవ్వాలని. అర్హులైన నూతనంగా సదరం సర్టిపికెట్ ఉన్నావారు పెన్షన్ దరఖాస్తూ పెట్టుకొనే అవకాశం కల్పించాలని. సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహిం చాలని. దివ్యాంగ్యులందరికి బ్యాంకు లింకేజి లేకుండా 10లక్షలు సబ్సిడీ లోన్ ఇవ్వాలని. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. ఆర్టీసీ బస్సుల్లో పూర్తి గా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. తధనంతరం మండల అభివృద్ధి అధికారి శేషు కుమార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. మాజీ ఎంపీటీసీ అంగోతు నరేష్. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ దివ్యాంగు లాసం ఘం నాయకులు గుండాలా కొమరయ్య. శ్రీరాములు, నాయకులు ఉప్పుల నాగమ ల్లు, వెంకటేష్, బొజ్జ సాయికిరణ్. గోపగాని వెంకన్న తదితరులు దివ్యాంగులు పాల్గొని మండల అభివృద్ధి అధికారి శేషు కుమార్ గారికి డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందచేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైర్స్ మల్టీ బ్రాండ్ షోరూం ప్రారంభం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల నూతనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైర్స్ మల్టీ బ్రాండెడ్ షోరూమ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పురపాలిక అధ్యక్షులు సుర్వి నరసింహ, కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్, సంద గళ్ళ సతీష్, కోరగోని లింగస్వామి, తూర్పునూరి మల్లేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల పురపాలక ప్రాంత పరిసర ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. షోరూం యజమాని తూర్పునూరి సాయి గౌడ్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ టైర్లు, బ్రిడ్జ్ స్టోన్, అపోలో, సియట్, జెకె టైర్ సంబంధిత కంపెనీ టైర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవ్వగొని వెంకటేశం, తూర్పునూరి రవి గౌడ్, తూర్పునురి నరసింహ, తూర్పునూరి లింగస్వామి, కొండూరి సత్యనారాయణ, పబ్బు శ్రీకాంత్, బాలగొని నరసింహ, చెరుకు అశోక్, బుడ్డ సురేష్, ఉష్కాగుల శ్రీశైలం, కళ్లెం నాగరాజు, బొంగు బాబు, ఎస్.కే.షకీల్ నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్



కోదాడ, మేజర్‌న్యూస్ : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గంటా నాగమణి, డాక్టర్ జూకూరి సంజవ్ కుమార్‌తో కలిసి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదరకముందే ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని తెలిపారు. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ల గురించి వివరించారు. పురుషుల్లో ధూమపానం, మద్యపానం, పొగాకు, మత్తుపదార్థాలు వాడటం, వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్ల వలన క్యాన్సర్ మహమ్మారి సోకుతుందన్నారు. సరైన జీవనశైలితో జీవన విధానంలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఆర్.కె.మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కె.వి చలం, దొడ్డ శ్రీధర్, ఉయ్యాల నరసయ్య, మురళి, మోష, దావీద్, మంద వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# రాజకీయ బీసీ యుద్ధభేరిని విజయవంతం చేసిన బీసీ బిడ్డలకు ధన్యవాదాలు

## - ఎరుకల వెంకటేష్ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రశ్నించే గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో వరంగల్ జిల్లా హన్మకొండ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభకు లక్షలాదిగా తరలివచ్చి తీన్మార్ మల్లన్నను ఆశీర్వదించి సభను విజయవంతం చేసిన బీసీ సోదర సోదరీ మణులందరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు రాజ్యాధికారమే ధ్యేయంగా తమ హక్కుల సాధనకోసం స్వచ్ఛందంగా రాష్టం నలు మూలలనుండి లక్షలాదిగా బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్తా చాటారని హర్షం వ్యక్తంచేశారు. అనుక్షణం బీసీల సంక్షేమం కొరకు అలుపెరుగని పోరాటం చేస్తున్న మల్లన్నకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో సుదర్శన నరసింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చార ణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయ మానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాం బరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రా లతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# ప్రజలందరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా జడ్జి శ్రీవాణి, డాక్టర్ గీతనాగశ్రీ



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రజలందరూ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా జడ్జి శ్రీవాణి, ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతనాగశ్రీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాయినిగూడెం నందు అక్షర ఫౌండేషన్, సూర్యాపేట, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతానాగేశ్వరి చే నిర్వహించిన క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిధులుగా వారు విచ్చేసి మాట్లాడారు. క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధని, ప్రపంచంలో వంద రకాల క్యాన్సర్లు ఉన్నాయని తెలిపారు. దేశంలో క్యాన్సర్‌తో మృతి చెందే వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి సోకడానికి ముఖ్య కారణాలు జన్యువులు, జీవనశైలి, ఆహారపు అలవాట్ల వలన క్యాన్సర్ బారిన పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో రొమ్ము, గర్భాశయ, కిడ్నీ, ఊపిరి తిత్తులు, నోటి, యూరినల్ క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నేడు క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయవచ్చని స్పష్టం చేశారు. సర్జరీ కంటే నివారణపై దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో అక్షర ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, ఆడెపు రమేష్, సాధినేని శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, వినయ్‌కుమార్, నీలిమ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

### ప్రశాంతంగా నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా ఊరుకునే ప్రసక్తే లేదని వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. సోమవారం స్థానిక ఎల్ ఎన్ గార్డెన్‌లో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం, సన్మానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో నికార్సైన కార్యకర్తలు ఉన్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కొందరు కాంగ్రెస్ లోకి వచ్చి పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయదని, అధైర్య పడవద్దని తెలిపారు. కార్యకర్తలు లేకుంటే పార్టీ కూడా ఉండదన్నారు. నియోజకవర్గానికి తన కార్పొరేషన్ నుంచి అత్యధిక నిధులు మంజూరు చేయించి షెడ్యూల్ కులాల వారి సంక్షేమానికి పాటుపడతానన్నారు. కరోన సమయంలో కూడా 4 అంబులెన్సులు పెట్టి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తనను అణచాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని, ఎంత తొక్కితే అంత ఎదిగి పెద్ద పదవిని పొందుతానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బెదిరింపులకు భయపడవద్దని కష్టపడ్డ వారికి బి ఫామ్ వస్తుందని, వారికోసం తాను ప్రచారం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తున్నట్లు, ఎవరికి ఆపద వచ్చినా ముందుంటానని తెలిపారు. పార్టీ కోసం కలిసికట్టుగా ఉండి ముందుకు పోవాలన్నారు. సమావేశానికి పోవద్దని బెదిరింపులు, వచ్చాయని నాయకులు కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని రేషన్ కార్డులు, ఇందిరమ్మ



ఇండ్లు అందుతాయని అన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచందర్ రావు మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడవద్దని, పార్టీ కోసం మమేకమై పనిచేయాలని అన్నారు. కార్యకర్తలను గౌరవం ఇవ్వక పోవడం, కొందరి ఒంటెత్తు పోకడల సమాచారం అధిష్టానం దృష్టికి పోతుందన్నారు. మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపీ అధ్యక్షతన నియోజకవర్గ వ్యాప్తంగా కోఆర్డినేషన్ కమిటీని చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కృషితో ఎమ్మెల్యేగా గెలిచిన సామేల్ కాంగ్రెస్ కార్యకర్తలను దూరం పెడుతున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి తమకు అండగా ఉండనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా బాధ్యులు యోగానంద చారి, యుగంధర్, అంజయ్య తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు కు క్యేడరే లేదని, గత ఎమ్మెల్యే భూమి మీద ఉన్న ఇసుక దోపిడీ చేస్తే, ఈ ఎమ్మెల్యే నీళ్లలో ఉన్న ఇసుకను కూడా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే సామేల్ తాను అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను పార్టీలోకి ఎట్టి పరిస్థితులలో తీసుకోబోనని చెప్పి ఈరోజు ఆ మాట తప్పుతున్నాడని అన్నారు. ప్రతిపక్ష నాయకునిగా, నియంతగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ తెలంగాణ ఉద్యమకారుడైన తన కొడుకు శ్రీకాంత్ చారి తన కోసం చనిపోయాడా అని అవమానించారని ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం ప్రీతంతోపాటు, నూతనంగా నియామకమైన పైళ్ళ సోమిరెడ్డిని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం లోని 9 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.